BOOK POST- PRINTED MATTER
Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు


# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 3-178, 5th Lane,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

RNI APTEL /2006/17980

Published from VISAKHAPATNAM | సంపుటి : 4 | సంచిక : 13 | ఎడిటర్ : వై.కనకరాజు | 2010 మార్చి 1-15 | పేజీలు : 8 | వెల : 5/-


★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




చరాచర సృష్టిలో మనకంటికి కనబడేవి, కనబడనివి ఎన్నో వున్నాయని నేడు సైన్సు ద్వారా మనం తెలుసుకుంటున్నాం. సృష్టిని గూర్చి ఒక్కొక్కరహస్యం శాస్త్రవేత్తలు బయల్పరుస్తూంటే ఎవరికైనా ఆశ్చర్యం కలుగక మానదు. అలా బయల్పడుతున్నది స్వల్పమే. ఆ స్వల్పమైన వాటిద్వారానే దేవుని శక్తిని, ఆయనకు మనపై వున్న ప్రేమను గూర్చి ఆలోచిస్తే విస్తుపోతాం. నక్షత్రాలు , గ్రహాలు ఒకటేమిటి ఈ సృష్టంతా మహా వేగంతో పరిభ్రమిస్తున్నాయన్నది మనకు తెలిసిందే. అంతవేగంగా అవి తిరుగుతున్ననూ ఒకదానినొకటి ఢీకొట్టుట లేదు. అలా ఢీకొంటే మన మనుగడ సాగేదే కాదు. వాటిని అంతవేగంగా త్రిప్పే శక్తిని కలిగి తేడా లేని విధంగా వాటిని నడుపు దేవునిదే అత్యున్నత పరిపాలనంటే కాదనగలవారెవరు ? కాదనుట అసాధ్యమనిపిస్తుంది. దేవుడు చేసిన సృష్టి అంతయు ఆనాటి నుండి నేటివరకు ఆయన అదుపాజ్ఞలను మనకోసం నిర్వర్తిస్తుందని గ్రహించగలం. ఎందుకంటే దానిక్కారణం మనపై దేవునికి గల అవ్యాజానురాగమైన ప్రేమే సుమా! సూర్యుడు ఏనాడూ ఆలస్యంగా రావట్లేదు. చంద్రుడు అంతే! సృష్టి ఎక్కడా తేడా లేనట్లు పరిభ్రమిస్తుంది. మానవులు చేసిన విమానాలు, రైళ్లు, బస్సులు, మొదలగున్నవన్నీ ఆలస్యంగానే నడుస్తాయి. అయినా మనం సరిపెట్టుకుంటాం. ఆలస్యమైతే చాలా మామూలుగానే తీసుకుంటాం. మరి అదే విధంగా సూర్యచంద్ర గ్రహ నక్షత్ర సముదాయాలు తిరిగే సమయాల్లో తేడా వస్తే మన పరిస్థితేంటి? ఆలోచిస్తేనే బహుభయం కలుగుతుంది. దేవుని గూర్చి, ఆయన శక్తిని గూర్చి, సృష్టిని గూర్చి బైబిలు సంపూర్ణంగా బయలు పరచుటను బట్టి క్రైస్తవులమైన మనం ఎంతో ఆనందించాలి. సృష్టికి సంబంధించిన ప్రతి ప్రశ్నకు బైబిలు

2లో....

# కలవరపెడుతున్న బొత్స వ్యాఖ్యలు?!



*మార్చి 1:* రాష్ట్రం విడిపోతే మేలని తాననలేదన్నారు రాష్ట్ర పంచాయతీ శాఖామాత్యులు బొత్స సత్యనారాయణ. తాను చేసిన వ్యాఖ్యలను సరిగా అర్థం చేసుకోనివారే తనపై అనవసర విమర్శలు చేస్తున్నారన్నారు. ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర వెనుకబాటు తనంలో ముందంజలో ఉందన్నారు. స్థానిక నాయకులు తనకంటే ముందు మంత్రులుగా ఉండి ఉత్తరాంధ్రకు చేసిందేమీ లేదన్నారు. వారు అప్పటి తమ ప్రభుత్వం ద్వారా తెలంగాణాకు అనుకూలంగానే మాట్లాడారని, అందుకు తగ్గ విధంగానే ఢిల్లీ వారికి వారి పార్టీ తరఫున అంగీకారాన్ని కూడా తెలిపారన్నది ప్రజలందరికీ తెలుసన్నారు. అది మరచి ఇప్పుడు తనపై అనవసరంగా బురదజల్లేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఏదైతేనేం! ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని ఢిల్లీ వరకు విన్పించేలా మాట్లాడిన తొలి నాయకుడు బొత్స సత్యనారాయణేనని ఆంధ్రయూనివర్సిటీ విద్యార్థుల్లో అనేకులు బొత్సకు తమ మద్దతు తెలిపారు. కలిసుంటే లాభమేంటన్న బొత్స ప్రశ్నకు విమర్శించేవారు సమాధానం చెప్పాలని కూడా వారంటున్నారు.

## మాకు ఆరు వేలు ఎక్కువే

ఓ టివి ఛానల్లో ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని తెలియజేస్తూ బొత్స సత్యనారాయణ మాకు ఆరువేలు ఎక్కువే అన్నారు. ఆ మాటలో ఎంతో నిజముందనిపించకమానదు. హైద్రాబాద్ ప్రాంతంలో ఉద్యోగాల నియామకాలకు సంబంధించి నిర్ణయం తీసుకునేటప్పుడు ఆరువేల జీతమున్న ఆ ఉద్యోగాలకి ఎవరూ రాలేదన్నారు. ఇక్కడ ఆరువేలంటే చాలా చిన్న మొత్తంగా కన్పించవచ్చు. కానీ మా ప్రాంతంలో అవే ఉద్యోగాలకు వేల సంఖ్యలో ఇంటర్వ్యూలకు వస్తారని చెప్పారు.

# తెల్లకార్డుల్లో అరకోటిపైనే బోగస్!

ప్రభుత్వం అందించే పలు ప్రయోజనాలు పేదలకు సక్రమంగా అందట్లేదన్న అభిప్రాయాలు అంతటా వింటుంటాం. అందుకో పెద్ద ఉదాహరణగా తెల్లకార్డులని చెప్పొచ్చు. తెల్లకార్డుల లబ్ధిదారుల్లో అర్హతగల వారికై ప్రభుత్వం చేపట్టిన సర్వేలో వెల్లడవుతున్న నిజాలు ఆయా అధికారులనే విస్తుపోయేట్లు చేస్తున్నాయట! ఆరోగ్యశ్రీ పథకం తెల్లకార్డు లబ్దిదారులకే చెందడం దీనికి కారణంగా చూపెడుతున్నారు విశ్లేషకులు. ఇది ముమ్మాటికీ నిజమనే విషయాన్ని మునుపు ఓ మంత్రివర్యులు ఒప్పుకున్నట్లూ చెప్తున్నారు. ఏదేమైనా ప్రభుత్వం అందించే ప్రతీ పథకం నిజమైన లబ్దిదారులకే చెందాలి. అలా చెందాలంటే కేవలం ప్రభుత్వానిదే బాధ్యత అని తలంచక, ప్రజల్లోనూ మార్పు రావాల్సిందే. మనకున్న అర్హతను బట్టి ఆయా పథకాలు నిజంగా మనకి వర్తిస్తాయా, వర్తించవా అన్నది ఎవరికి వారే ఆలోచించుకోవాలి. మనందరిలో అలాంటి మార్పు వస్తేనే ప్రభుత్వం అందించే ఏ పథకమైనా సఫలీకృతమవగలదు. ఇది ఎందరో ఆధ్యాత్మిక, సామాజిక వేత్తల అభిప్రాయం. వారి అభిప్రాయాన్ని అందరూ ఆచరించి అమలు పరచే రోజులు ఇప్పటినుండైనా మొదలవాలని ఆశిద్దాం.

# మహిళలు... మహారాణులు!

- 33 శాతం రిజర్వేషనుతో భారత మహిళకు పట్టం
- రాజీవుని కోరిక.... నెరవేర్చిన సోనియా



14 ఏళ్ల నిరీక్షణానంతరం రాజ్య సభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లు ఆమోదించబడింది. ఇది దేశ వ్యాప్తంగా మహిళల్లో ఆనోందోత్సవాల్ని కలుగజేసింది. సామాన్యులకు దాని ఫలాలు ఇప్పట్లో తెలియకున్నా....అవగాహన గలవారికెరుకే! ఇదివరకు మహిళాబిల్లుకు ఎప్పుడూ ఆటంకాలే. అన్నింటినీ దాటుకొని ఆమోదించబడుటలో ప్రధాన భూమిక కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాదే. ఆమె అందర్నీ కలుపుకుపోయారు. ఆమోదానికి కారణం తామే అనకుండా సంఘీబావం తెలిపి ఓటేసిన ప్రతిపార్టీకి ఆపాదించారు. కొన్ని నిర్ణయాలు తీసుకొనేటప్పుడు సాహసం తప్పదన్న తన మాటను సోనియా చేతల్లో నిరూపించారు. అయితే

2లో....

# కోనేరు ఇక లేరు



*మార్చి 15, హైద్రాబాద్ :* కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కోనేరు రంగారావు సోమవారం మృతిచెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆరోగ్యం క్షీణించడంతో మరణం సంభవించింది.

2లో....

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము

*(మొదటి పేజీ తరువాయి)*

సమాధానమిస్తుందని పండితులెందరో సాక్ష్యమిస్తున్నారు. అట్టి బైబిలును కలిగిన క్రైస్తవులెంత ధన్యులో అను భావం ఇతరులకు కలగాలి. మన మాటలు, చేతలు ఉంటు న్నాయా అన్నది మనకై మనం పరీక్షించుకోవాలి. ఈ విషయంలో బోధకుల పాత్ర చాలా ప్రాముఖ్యమైనది. మనలో బైబిలును చదివి ధ్యానించు వారు ఎందరుంటారు? మన పిల్లలకు బైబిలు యొక్క ఔన్నత్యం మనం తెలియజేస్తున్నామా? వారికి బైబిలునందున్న దేవుని మనసు తెలుసా ? లేక వారు కేవలం ఆదివారం పుస్తకంగా మాత్రమే బైబిలును వాడుతున్నారా? అలా వాడితే అది మన బట్టేనని గ్రహించుకోవాలి. తండ్రులు , తల్లులు ఏమి చేయుదురో, పిల్లలు అదే చేయుదురనే వాక్యం గుర్తుంచుకోవాలి. సృష్టిని గూర్చి బైబిలెంత చక్కగా వివరించిందో చూద్దామా మరి!

**★ "సూర్య చంద్రులారా ఆయనను స్తుతించుడి కాంతి గల నక్షత్రము లారా మీరందరు ఆయనను స్తుతించుడి. పరమాకాశములారా, ఆకాశముపైనున్న జలములారా ఆయనను స్తుతించండి. యెహోవా ఆజ్ఞ యీయగా అవి పుట్టెను. .. ఆయన వాటిని నిత్య స్థాయువులుగా స్థిరపరచియున్నాడు.ఆయన వాటికి కట్టడనియమించెను. ఏదియు దాని నతిక్రమింపదు.**

ప్రియులారా! పై లేఖనం వ్రాయబడి నేటికి వేల సంవత్సరాలు గడిచాయని పండితులు చెప్తుంటారు. లేఖనం వ్రాసిన ఆనాటికి నేడు మనకున్నటువంటి శాస్త్ర పరిజ్ఞానం లేదు. దేవుడే తన ఆత్మ ద్వారా వారిచే లేఖనాలు వ్రాయించాడని బైబిలు స్వసాక్ష్యమిస్తుంది. అందునుబట్టి అప్పటివారు వ్రాసిన మానవుల కతీతమైన సంగతులు దేవుని ప్రేరణచే వ్రాయబడ్డాయని నమ్మాలి. అవి నేటి శాస్త్రవేత్తల నిరూపణలకు సరితూగుచున్నాయి. ఇది మన కన్నులకు ఆశ్చర్యం. పై లేఖన ప్రకారం దేవుడు సృష్టిలో చేసిన ప్రతి వస్తువుకు ఒక క్రమం, స్థిరం ఏర్పరచారని గ్రహించవచ్చు. నేటికిని ఆయన ఆజ్ఞను పాటిస్తూ అవి ఓ క్రమంలో వున్నాయని మనం చూడగలుగుతున్నాం. వాటికి దేవుడు




మన వలే స్వతంత్రతను ఇచ్చినట్లు బైబిలు నందెక్కడను కానరాదు. మనం ఆయన పోలికని, అందువల్లే ఆయన మనల్ని స్వాతంత్రులుగా చేసారని బైబిలు తెలియజేస్తుంది. దేవుడు మనకు స్వాతంత్రతను ఇచ్చుట వల్లే మనం అనేకసార్లు హద్దులు మీరి కష్టాలు కోరి తెచ్చుకుంటున్నాం. ఆ స్వాతంత్రతను వినాశనానికి గాక, విశ్వవ్యాప్త సౌభ్రాతృత్వం విరాజిల్లజేయుటకు ఉపయోగించాలి. అలాంటివారే దేవుని స్వరూపాలుగా గుర్తించబడతారు. అలా గుర్తించబడిన వారిలో ప్రాముఖ్యత గల వ్యక్తే మన ప్రభువైన యేసుక్రీస్తు. ఆయన ఆనాటి నుండి నేటివరకు కోట్లాదిమంది హృదయాల్లో నిండుకొంటున్న హృదయాధీశుడు. తన క్రీస్తు శకం ద్వారా యావత్ ప్రపంచాన్నే నిర్దేశిస్తూ పరిపాలిస్తున్న 'సింహాసనాసీనుడు'.

*(మిగతా వచ్చే సంచికలో....)*

## మహిళలు... మహారాణులు!

*(మొదటి పేజీ తరువాయి)*

మహిళా దినోత్సవం నాడు భారత మహిళకు కానుకగా ఇద్దామనుకున్నది మాత్రం నెరవేరలేదు. ఏదైతేనేం మహిళా బిల్లు అన్ని విధాలా ఆమోదానికి నోచుకొని సంపూర్ణంగా అమలైతే మహిళలకు మేలు. అందుకు అందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలి. మహిళలకు ఇలా అన్నిటా హక్కులను ఆపాదిస్తున్న దేశాలు చాలానే ఉన్నాయి. ఆకాశంలో సగం అంటున్న మహిళ నిజంగానే 50 శాతం హక్కు పొందాలి. బైబిల్లో దేవుడు వారికట్టి శాతాన్ని ఇచ్చినట్లు చూడగలం. అలా ఉంటే లోకంలో స్త్రీ పురుషుల మధ్య ఇజాలు, బేషజాలు తొలగి సమానత్వం ఏర్పడుతుందనుటలో సందేహం లేదు. అనేకుల్లా స్త్రీ కొంచెం తక్కువ సమానం అనకుండా, సాటియైన సహాయం అన్న బైబిల్లో దేవుని మాట మనకెంతో గొప్పగా కన్పడుతుంది. కాబట్టి మనం స్త్రీని 'సాటియైన' సహాయంగా భావిస్తున్నాం. అలా అనేకులను అనుసరింపజేసే విధంగా ఉన్న క్రైస్తవ కుటుంబాలు దేవుని ఆశీర్వాదాలకు నోచుకుంటాయి. ఇది బైబిలిస్తున్న భరోసా.

## కోనేరు ఇక లేరు

*(మొదటి పేజీ తరువాయి)*

గతేడాదిలోనే ఆయన భార్య అలీసమ్మ మృతిచెందారు. గతేడాదిలోనే వారి స్వస్థలంలో యేసుక్రీస్తు ప్రార్థనామందిరాన్ని నిర్మించి ప్రారంభించారు. బీధలకు అనేకవిధాలుగా వారి కుటుంబం ఆదుకొనేది. ప్రభు సేవలో బలంగా వాడబడుతున్న కుటుంబంలో పెద్దలిద్దరూ ఒక ఏడాది తేడలోనే మృతి చెందుట ఆ ప్రాంత క్రైస్తవులు జీర్ణించుకోలేకపోతున్నారు. సేవలో వారి కుటుంబం ఎంతో ఘనమైనదని ఆ ప్రాంత క్రైస్తవులు చెప్తున్నారు. కోనేరు రంగారావు లేని లోటు రాజకీయ రంగంలోనే కాక క్రైస్తవ సేవా రంగానికి కూడా స్పష్టంగా కన్పడుతుందని వారు భావిస్తున్నారు. వారి కుటుంబాదరణ కొరకు ప్రభువును ప్రార్థిస్తామని ఆ ప్రాంత కాపర్లు, వారి లబ్ది పొందినవారు తెలిపారు.

## భూలోక వింతలు?!

*దుబాయ్. ప్రసిద్ధిగాంచిన కట్టడాలకు పెట్టింది పేరు. ఇప్పటివరకు కట్టడాలలో ఉన్న రికార్డులన్ని దుబాయ్ సొంతం. ఏదైనా చెయ్యగలమన్న నమ్మకం వారికున్న బలం. ఆకాశహర్మ్యాలను సైతం కట్టి ప్రపంచమంతా ముక్కున వేలేసుకొనేట్లు చేస్తున్న దేశం. తాజాగా దుబాయ్ నిర్మించిన భవనం 'బుర్జ్ దుబాయ్'. దీన్ని ప్రపంచంలోనే అతి ఎత్తైన భవనంగా తీర్చి దిద్దారు. దీని వ్యయం అక్షరాల 7500 కోట్ల రూపాయలట! 160 అంతస్తులు గలదీ కట్టడం.*

***పేరులో మార్పు*** *: మొదట దీనికి బుర్జ్ దుబాయ్‌గా నామకరణం చేసారు. గాని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అని పిలిచే దేశాల కూటమిలో దుబాయ్ కూడా ఒకటి. ఆ కూటమి ప్రెసిడెంట్ ఖలీఫా. ఆయన పేరు కలిసొచ్చేలా బుర్జ్‌దుబాయ్‌ను కాస్త బుర్జ్ ఖలీఫాగా మార్చారు.*

***రికార్డులు బ్రేక్:*** *ఈ భవనం కట్టకమునుపు ప్రపంచంలోనే అతి ఎత్తైన భవనంగా పేరుగాంచినది తైవాన్‌లోని 'తైపే' భవనం. దాని ఎత్తు 508 మీటర్లు. గాని ఇప్పటి బుర్జ్ ఖలీఫా ఎత్తు 828 మీటర్లు. తైపేలో 101 అంతస్తులుంటే, ఇందులో 160 అంతస్తులున్నాయి.*

***ప్రత్యేకతలు:***

- ❖ దీనిలో 57 లిఫ్టులున్నాయి. అవి గంటకు 64 కిలో మీటర్ల వేగంతో తిరుగుతాయి. ఎన్ని మెట్లో తెలుసా? 3000 మెట్లు.
- ❖ భవనానికి వాడిన కాంక్రీట్ పరిమాణం మొత్తం 3,30,000 క్యూబిక్ మీటర్లు. ఇది లక్షా పదివేల ఏనుగుల బరువుకి సమానం.
- ❖ ఇందులో 12 వేలమంది నివసించే విధంగా 1,044 విలాసవంతమైన ఫ్లాట్లను నిర్మించారు.
- ❖ ప్రపంచంలోనే అతి పెద్ద దుకాణ సముదాయం కూడా ఇందులోనే ఉంది.
- ❖ 17 ఫుట్‌బాల్ మైదానాలంత విస్తీర్ణంలో నిర్మించారట ఈ భవనం.
- ❖ భవనం ముందున్న మ్యూజిక్ వాటర్ ఫౌంటెన్ కూడా ప్రపంచలోనే అతి పెద్దదట. ఇది 50 అంతస్తుల వరకు వాటర్‌ను ఎగజిమ్ముతుంది.
- ❖ 158వ అంతస్తులో మసీదును, 76వ అంతస్తులో ఓ స్విమింగ్ పూల్‌ను నిర్మించారు.
- ❖ దీనిని 5సంవత్సరాల వ్యవధిలో నిర్మించారు.



## కావలెను

ప్రతి జిల్లాలో క్రైస్తవనాడు ఉపకార్యాలయాలను ప్రారంభించాలనుకుంటున్నాం. కార్యాలయ నిర్వాహణ, జిల్లాలో గల ముఖ్య సంగతులు మరియు సంఘాలలో జరిగే కార్యక్రమాల వివరాలు సేకరించుట యందు ఆసక్తి గల వారు సంప్రదించండి.

ఫోన్స్ : 9490266640, 9346960601

క్రైస్తవనాడు మరింత విస్తరింపజేయుటకు పెట్టుబడి పెట్టుటకు ఆసక్తిగలవారు సంప్రదించండి.

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును-బైబిల్

SAHITHI CERAMICS

ALL WALL & FLOOR TILES

SANITARY WARE

#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16

Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15



## క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

వివరాలు సంపూర్ణంగా తెల్సుకొనేందుకు సంప్రదించండి!

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116

అనేకమంది చందాదారుల, ప్రకటనకర్తల సౌలభ్యం కొరకు, వారి కోరికమేరకు క్రైస్తవనాడు ఆన్‌లైన్ అకౌంట్ నెంబరు ఈ దిగువ ఇవ్వబడింది.

**CHRISTAVANAADU**

*Current Account No.*

**Andhra Bank**

**13 96 111 00 00 00 52**

**Adarsh Nagar Branch, Visakha-530 040.**

ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సహకరించగలరని కోరుతున్నాం. -క్రైస్తవనాడు

*మీ కుటుంబం తరుపున*

**సువార్త ప్రకటించాలనుందా?!**

రండి, సేవలో భాగస్తులై దేవుని ఆశీర్వాదాలు పొందుదాం!

అనేక ప్రాంతాల్లో క్రీస్తు సువార్తా పరిచర్య జరింగించుటకు ఎడిటర్‌ను సంప్రదించండి.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 4 సంచిక : 13 1-15 మార్చి , 2010

★ ★ ★

# ధనం ఎవరికోసం?

మినిస్ట్రీల పేరున ఎన్నో రకాలుగా ధనం సంపాదిస్తూ విలాసాలు వెలగబెట్టే వారెందరో గలరు. దేవుని పేరున అలా చేయుట తగదు గాక తగదు. అది శాపానికి, కుటుంబ నాశనానికి హేతువు కాగలదు. అందుకు సాదృశ్యంగా నేడు అనేక మినిస్ట్రీలు కన్పడుతున్నాయి. పరిచర్యల పేరున ఎకరాలకు ఎకరాలు భూములుంటాయి. బిల్డింగులు, వాహనాలకైతే లెక్కే ఉండదు. విందులు, వినోదాలు, విలాసాలు, విహారయాత్రలకు అంతే ఉండదు. ఇదేనా క్రీస్తు చేయమన్న పరిచర్య అంటే దానికి వారి దగ్గర జవాబుండదు. అలా విలాసజీవితాలు గడిపిన వారెందరో తర్వాతి దినాల్లో దేవోగ్రతకు పాత్రులవుతున్నారు. శపించబడి, బిడ్డలను 'అనవసరంగా' పోగొట్టుకొంటున్నారు. తమ ఇంటిలో యూదా మరణాలు సంభవించేందుకు కారకులౌవుతున్నారు. ఏలీ కుమారుల్లా తమ కుమారులను, కుమార్తెలను తయారు చేస్తూ దేవుని ఉగ్రతకు వారిని పాత్రులుగా మారుస్తున్నారు. దేవుని కృపకు పాత్రులుగా మలచాల్సిన బిడ్డల్ని దైవోగ్రతకు పాత్రులుగా చేయటం వారి స్వయం కృతాపరాధం. అందుకు కారణం వారికి వాక్యావగాహన, ఆచరణ కొదువుండుటే! దేవుని సేవాపరిచర్యలు విస్తరిస్తారని వారిని నమ్మి, వారికి ధనం ఇచ్చిన దేవున్ని వారు మోసం చేస్తే దేవుడు చూస్తూ ఊరకుంటారా? ఎంత మాత్రం ఊరుకోరు. దేవుడు 'దీర్ఘశాంతం' వహిస్తానన్నారేగాని 'శాశ్వత శాంతం' కాదని అట్టి వారు గుర్తెరగాలి. ఇచ్చిన ధనాన్ని సేవలోనున్న అందరికీ సహకారంగా వాడే వారే నిజసేవకులు, దేవునికి ఇష్టులు. దేవుడు సేవకై ఇచ్చిన ధనాన్ని దొంగిలించి తన అవసరాలకు వాడే వారందరికి యూదా మరణం తథ్యం. అట్టి వారు సేవలో భ్రష్టులే సుమా. ప్రియసేవకులూ! ఆలోచించండి సేవలో దేవునికిష్టులుగా ఉండాలనుకుంటున్నారా? లేక భ్రష్టులై 'కుటుంబ సాక్ష్యం' పోగొట్టుకొని నరకానికి పోవాలనుకుంటున్నారా? బైబిలు బోధ ఇది. పాటించకుంటే బాధలు తప్పవు. తస్మాత్ జాగ్రత్త!

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

రాజు వై.కె.

గమనిక : మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

★ గుర్తున్న వచనాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్లోవి.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

సం॥ చందా రూ. **200**/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాద్యత వహించలేం. పాఠకులిది గమనించి సహకరించగలరు. బైబిలుపై ప్రశ్నలున్నా లేక విమర్శ, సద్విమర్శలు చేసేందుకైనా ఉత్తరం వ్రాయండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 64

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



- వై.ఎల్. రవిరాజు

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం " శీర్షిక ముఖ్యోద్ధేశము.

## ★ నీవు అనేక జనములకు తండ్రివగుదువు

దేవుడు నరులను తల్లి గర్భంలో నిర్మించిన విధానంలో మరో అద్భుత కోణం ఏంటంటే పుట్టబోయే పిల్లలు ఏం అవుతారోనన్న విషయాన్ని చెప్పడం. ఆ వచనాలు మనం బైబిలునందు చూడగలం.

**★ గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నెరిగితిని, నీవు గర్భమునుండి బయలుపడక మునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిని, జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని.**

యిర్మీయా ఇంకా భూమ్మీద జన్మిచలేదు. పుట్టకముందే పుట్టబోయేవాడు ఏం అవుతాడో దేవుడు చెప్తున్నారంటే ఎంతో ఆశ్చర్యంగా ఉంది. అలాగే యేసుక్రీస్తు వారు పుట్టకమునుపే కన్యకయైన మరియ యొద్దకు దేవదూత వచ్చి నీ గర్భంలో పుట్టబోయే వాడు దేవుని కుమారుడును మరియు లోక రక్షకునిగా గుర్తింపబడతాడని చెప్పబడినట్లు మనం బైబిల్లో చూడగలం.

**★ ఇదిగో నీవు గర్భము ధరించి కుమారిని కని ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు. ఆయన గొప్పవాడై సర్వోన్నతుని కుమారుడనబడును.**

**★ దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు; ఈయన ప్రభువైన క్రీస్తు.**

మన జీవితాల్లో పితలురర నుండి మన వరకు ఇలా ఎవరైనా ఎవరికైనా కనబడి చెప్పారా? అంటే చెప్పలేదనే అంటారందరూ. ఎందుకంటే పుడుతున్న పిల్లలు ఖచ్చితంగా ఏం అవుతారో చెప్పలేకపోతున్న రోజుల్లో మనం ఉన్నాం. పుట్టబోయే వాడు డాక్టరా, ఇంజినీరా, యాక్టరా లేక దేశద్రోహానన్నది ఊహించలేం. మరి అప్పటి కాలంలో దేవుడు అంత ఖచ్చితంగా ఎందుకలా చెప్పారో గ్రహించాలి. ఇతను ఫలనా ప్రవక్తని, ఇతను రక్షకుడని దేవుడు చెప్పినట్లు బైబిల్లో చదువుతున్నాం. ఆ కాలంలో చెప్పినట్లు ఇప్పుడెందుకు చెప్పట్లేదన్నది మిలియన్ డాలర్ ప్రశ్నగానే కన్పడుతోంది. ఈ విషయమై ఇప్పట్లో దేవుడెందుకు చెప్పట్లేదని ఆలోచిస్తే ఈ విషయం అవగాహనకొస్తుంది. అదేదనగా..... ఆ విధంగా ఇప్పట్లో మనకోసం మన తల్లిదండ్రులకు దేవుడు ఎవరితోనైనా తెలియజేస్తే, దేవుని మరిచి తెలియజేసేందుకు దేవుడు వాడుకొన్న వ్యక్తిని పూజించ మొదలుపెట్టుట ఖాయం.

## ★ ఆమె అనేక జనములకు తల్లియై యుండును

తద్వారా దేవునికి రావాల్సిన మహిమను మనుష్యులే పొందుతారు. ఇది దైవ చిత్త వ్యతిరేకం. ఆనాడైతే దేవుని దగ్గరనుండి తమ యొద్దకు కబురు తీసుకువచ్చిన దేవదూతలను వారు పూజించక కబురు పంపిన దేవుని మాత్రమే వారు ఘనపర్చారు, మహిమపర్చారు, పూజించారు. దేవునికి అందవలసినది దేవునికే చెందాలి. అందుకే తన పరిశుద్ధ గ్రంథంలో.....

**★ నా మహిమను నేను ఎవనికిని ఇచ్చువాడను కాను.**

ఇక్కడ ఇంకోవిషయం తెలుసుకోవాలి మనం. పుట్టిన బిడ్డ ముందుగానే ఫలనా పనిలో అభివృద్ధి చెందుతుందని మనకు తెలిస్తే.... ఇక ఆ బిడ్డ బాగోగులు పట్టించుకుంటామన్నది సందేహమే. ఆ బిడ్డ ఎలా తిరిగినా చివరకు అభివృద్ధి చెందుతుందని దేవునియొద్దనుండి వర్తమానం వచ్చింది కాబట్టి ఆ బిడ్డ తప్పని సరిగా అభివృద్ధి చెందుతుందనే భరోసా మనకు వచ్చేస్తుంది. భవిష్యత్తులో ఆ బిడ్డ ఏం అవుతుందో తెలియకపోతే ఆబిడ్డని జాగ్రత్తగా పెంచుటయేకాక అవసరమైన ప్రతి దానిని అందించి బహు ప్రియముగా చూసుకుంటాం. ఇక ముందు చెప్పబడిన యిర్మీయా, యేసుక్రీస్తు మొదలగు వారి జీవితాలు లోకానికి మేలుకరంగా దేవునికి మహిమార్థంగా ఉంటాయి కాబట్టే భవిష్యత్తు ఎరిగిన దేవుడు వారు పుట్టుకమునుపే ఆ వర్తమానాలు వారి తల్లిదండ్రుల యొద్దకు పంపారని గ్రహించాలి. ఎందుకంటే వారి తల్లిదండ్రులు దేవుని యందలి భయము, లేఖనాలను హృదయాల్లో భద్రపరుచుకొనే జీవితం గలవారు. కాబట్టే వారి యొద్దకు దేవుని వర్తమానం తీసుకొచ్చిన దూతలను వారు పూజించలేదు. ఇది చాలా ప్రాముఖ్యమైన సంగతి. ఎందుకంటే నేడు ఎందరో అబద్ధబోధకుల్ని, సన్యాసుల్ని, స్వాముల్ని పూజించుట చూస్తున్నాం. ఏ వ్యక్తీ లేక దేవుడు పంపిన ఏ దూతయైనా పూజార్హులు కారు. దేవుడొక్కడే పూజార్హుడని బైబిలును బట్టి మనం గ్రహిస్తూ ఆచరిస్తున్నాం. అలా దేవుని మహిమను తెలుసుకొనే వారు నేటి దినాల్లో బహు కొద్ది మందే కన్పడుతుంటారు. దేవుని చిత్తాన్ని గ్రహిస్తూ పుడుతున్న పిల్లలను ఎంతో జాగ్రత్తగా దేవునిలో పెంచాలే తప్ప లోకంలో కాదని గర్తెరగాలి.

గమనిక: మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.

**★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును**

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం! పాఠకులిది గమనించగలరు. అందుకై తదుపరి సంచికలు ఫాలో అవ్వండి.

# మీకు తెలుసా!

*సముద్రంలో ఉండే జంతువులన్నింటిలోకెల్లా పెద్ద జంతువు తిమింగలం. దాని పొడవు సుమారు వందకు అడుగులు పైనే ఉంటుందట. బరువు దాదాపు 200 టన్నులు. అంటే ఎనిమిది విమానాల బరువుకు సమానమన్నమాట. దాని గుండె పరిమాణం కారంత ఉంటుందట. నోటి వెడల్పు 30 అడుగులు. దానికి రోజు ఆహారమెంతో తెలుసా! 4 వేల కిలోలు. వీటి గుండె చప్పుడు రెండు కిలోమీటర్ల దూరం విన్పిస్తుందట. అంతే కాకుండా తిమింగలాలు వెయ్యి మైళ్ల దూరంలో ఉన్నప్పటికీ సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోగలవు. ఇవి జీవించే సంవత్సరాలు సుమారు 40 ఏళ్లు.*



# దేవుడిచ్చిన బహుమానం
## ఎస్తేరుకు జన్మదిన శుభాకాంక్షలు



మునుపు భవాని ఇప్పుడు క్రీస్తులో ఎస్తేరు

*మార్చి 15, విజయనగరం :*

- ❑ తల్లి తండ్రులు క్రీస్తు నెరిగింది 2008లోనే!
- ❑ వెంటనే బాప్తిస్మం
- ❑ అప్పటివరకు పాడటం తెలియని భవాని.
- ❑ తర్వాత ఎస్తేరుగా ఈ రెండేళ్లలోనే చక్కని స్వరంతో అనేకుల్ని ఆకట్టుకున్న వైనం.
- ❑ ఇది యేసు మా యెడల చేసిన కార్యమంటూ తల్లి తండ్రుల సంతోషం.
- ❑ సువార్తకు సహకారులుగా ఉంటామంటూ వారి నిశ్చయం.
- ❑ రాబోవు రోజుల్లో మాపాప ఎస్తేరు, మా బాబు జోయల్ (గణేష్) లు మరియు మేము దేవునిలో మరింత ఎదగాలని మీరందరూ ప్రార్థించాలని తల్లిదండ్రులైన త్రివేణి, గోపీకృష్ణ దంపతుల కోరిక.

(ఎస్తేరు పుట్టిన రోజు మార్చి 16)

The fear of the Lord is the beginning of wisdom... Prov. 9:10

St. Luke's School of Nursing Estd.1988
(Recognised by Govt. of A.P., A.P.N.M.C.& I.N.C., New Delhi.)
Course offered : General Nursing & Midwifery
Duration : 3 1/2 years
Eligibility : A Pass in (10+2/ Inter / V.H.S.E./H.S.E)
Age : 17-35 years (candidate should be medically fit)




St. Luke's College of Nursing (female)
(Recognised by Govt. of A.P., A.P.N.M.C & I.N.C., New Delhi, Affiliated to Dr. NTR University of Health Sciences, Vijayawada)

Smt. Vijaya Luke College of Nursing male & female
(Recognised by Govt. of A.P., A.P.N.M.C & I.N.C., New Delhi, Affiliated to Dr. NTR University of Health Sciences, Vijayawada)
Course offered : B. Sc Nursing
Duration : 4 years
Eligibility : A pass in 10+2/ Inter (with Physics, Chemistry and Biology as optional subjects) or Inter Vocational Nursing with 45% in (PCBE)
Age : 17-35 years

St. Luke's MPHW (F) Training Center
(Recognised by Govt. of A.P., A.P.N.M.C.Hyd.)
Course offered: MPHW (F)
Duration :18 Months
Eligibility : A pass in 10th Class
Age :17-35 years (candidate should be medically fit)

Practical training at all Govt. and Corporate Hospitals at Visakhapatnam

At The Lab Students engrossed in practical training



Years of Nursing Excellence 20 1988 2008 Lukes GOD'S OWN PEOPLE



St. Luke's School & College of Nursing
# 49, Sea Rock Building, Daspalla Hills, VSP-3.
Tel:0891-2565364, Fax: 0891-6616414,
Cell: 99483 41499, 99483 41496
web: stlukes.ac.in Email: preethumluke@hotmail.com

Smt. Vijaya Luke College of Nursing
# 30-12-13, Ranga Street, Dabagardens, vsp-20
Tel & Fax 0891-6631625, Cell:09951426625
E-mail: vijayalukecollegeofnursing@gmail.com

**లోకోక్తులు**

※ మానవుని జీవితాన్ని అన్నిటికంటే మిన్నగా శాస్త్రీయ విజ్ఞానమే మార్చివేసింది. ఇంతవరకు అజ్ఞానంగా ఉన్న ఒక కొత్త ప్రపంచానికి అది ద్వారాలు తెరిచింది. -నెహ్రూ

※ ధనికులంటే తక్కువగా, జాగ్రత్తగా ఖర్చుపెట్టేవారు - ఫ్రాన్సిస్ మూరే


# క్రీస్తు సువార్త స్వస్థత సభలు



**తేదీలు : 11,12,13 ఏప్రిల్ 2010**

**సమయం : సా॥ 6-30గం॥ల నుండి**

**స్థలం : మున్సిపల్ గ్రౌండ్, కోరమండల్ గేట్ ఎదురుగా, మల్కాపురం, విశాఖపట్నం.**

ప్రసంగికులు : **అపో. యనమల ఐజక్** గారు
ఎం.వి.పి. కోలని, విశాఖ

# Shalom Leather Works &
## SOUND SYSTEMS

● COLLEGE BAGS ● SCHOOL BAGS
●TRAVEL BAGS ● LAPTOP BAGS
● CONFERENCE BAGS
● EXECUTIVE BAGS
● BIBLE COVER ● PASTOR BAGS
● COMPLIMENTARY BAGS

*WE MANUFACTURE ALL KINDS OF BAGS*

**M.TIMOTHY**,
*PLOT NO: 6 BEHIND SBH, P.M.PALEM, VSP -530041*
*PH:9885953227*

*(యేసు) ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను. ప్రకటన 22:7*

ప్రభు మందిరము వారు నిర్వహించు

# యేసుక్రీస్తు రక్షణ సువార్త సభలు

*తేదీలు :* **2010 మార్చి 29,30,31**
సోమ, మంగళ, బుధవారములు

*స్థలం :* కళ్యాణ మండపం గ్రౌండ్స్
జానకయ్య పేట

*సమయం :* ప్రతిరోజు ఉ॥ 10 గం॥లకు, సా॥ 6:30 ని॥లకు

*వర్తమానికులు:* రెవ. కె. ప్రదీప్ కుమార్ గారు (సామర్లకోట) మరియు
రెవ. ఎ.డి. శిఖామణి గారు (జంగారెడ్డి గూడెం టి.వి. ప్రసంగికులు)

మార్చి 30 తేది
ఉ॥ 10గం॥లకు
**స్త్రీల రిట్రీట్**

దూర ప్రాంతముల నుండి వచ్చు వారికి భోజన వసతి కలదు

*అందరికీ ఆహ్వానం*

# స్నేహ మ్యారేజి బ్యూరో



ఎస్.ఎఫ్.ఎ. 1-223, ఎస్.ఆర్.ఎమ్.టి.
ఎదురుగా, ఆటోనగర్, బి.హెచ్.పి.వి.,
విశాఖపట్నం -12
email : satyanarayana.ndv@gmail.com



ఫోన్స్ : 9948810378 9493417868




ప్రియులారా ! మేము తెలియజేయు ప్రతి అంశము సత్య దూరము కాదు. కొన్నిచోట్ల కొంతమంది మాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తెలుస్తోంది. అటువంటి వారెవరైనా నేరుగా మమ్మల్ని సంప్రదించి వారి అభిప్రాయాలను తెలియజేయవచ్చు. లేక ఉత్తరాల ద్వారానైనా తెలియజేయవచ్చు. అలా మాకు వచ్చిన వాటిలోని భావాన్ని ప్రచురిస్తాం. తగిన విధంగా మా స్పందన తెలియజేస్తాం. బైబిలునందున్న లేఖనాలు ఏ ఒక్కరి సొత్తోకాదు. అవి విశ్వజనీనమైనవని మనం గుర్తెరగాలి. అపుడే మనం లేఖనాలకు పరిపూర్ణ న్యాయం చేయగలుగుతాం. గుత్తాధిపత్యం చెలాయించుటకు బైబిలు మన తండ్రుల తాతల జ్ఞానం కాదు. దేవుని దివ్య జ్ఞానం. దేవునిని మానవులెరుగుటకును, ఎరిగి మహిమ పరచుటకును , జీవనయాత్ర భూమిపై ముగిసిన క్షణమే ఆయన చెంతకు చేరుటకు మార్గదర్శి బైబిలు. అందువల్ల బైబిలు చదువునపుడును, ఆచరించునపుడును బహుజాగ్రత్త కలిగియుండుట ఆవశ్యకం. లేఖనాలను పరిశోధించాలి. మనం తెలుసుకోవాలనుకుంటున్న అంశాన్ని గూర్చి బైబిలునందు ఎక్కడెక్కడ ఉన్నవో వెతకాలి. దానికి ఓపిక కావాలి. ఓపిక లేనివారే తమకున్న మిడిమిడి జ్ఞానం వల్ల లేఖనాలను అపార్థము చేస్తుంటారని పండితుల అభిప్రాయం. అట్టివారు ఏదో ఒక లైను చదివి అదే దేవుని ఉద్దేశమని భావించి భోదించేస్తుంటారు. వారివల్లే అనవసర వాదోపవాదాలు వస్తుంటాయని విజ్ఞుల అభిప్రాయం. అటువంటి వారు వారి బోధనలతో విశ్వాసులను కలవరపరుస్తుంటారు. వారు చెప్పినదాంట్లో సత్యమెంతో పరీక్షిద్దాం రమ్మంటే మాత్రం వెనుకంజ వేస్తుంటారు. ప్రభుని రాకడలో మా సంఘమే ఎత్తబడుతుంది అనే గంభీరోపన్యాసాల్లో వీరు ముందుంటారు. లేఖనాలను పరిశోధించి సంపూర్ణంగా సత్యాన్ని తెలుసుకునే మనస్సు వీరికి ఉండదు. లేఖనాలను పరిశోదిద్దామంటే వారికెందుకు భయం ? ఆలోచించండి! ఎందుకంటే లేఖనాలపై వాళ్ళకు పట్టుండదని మనకు ఇట్టే తెలిసిపోతుంది కాబట్టి. అటువంటి బోధకులున్న ఏ సంఘమైనా క్రీస్తును వాడుకొనేది తమ బ్రతుకు తెరువుకు మాత్రమే. యేసుక్రీస్తు ప్రభువు బ్రతకడానికి వాడుకొనుటకు మాత్రమే ఉపయోగపడతారా ? లేక లేకనాలయందు స్పష్టంగా కన్పిస్తున్న ఆయన

## సంఘాలలో బోధకుల - విశ్వాసుల పాత్ర ....

# బైబిలును ఎరుగుటయే

★ దేవుడు నాపక్షమున నున్నాడని నాకు తెలియును. దేవుని బట్టి నేను ఆయన వాక్యమును కీర్తించెదను

తన్నెరిగిన వారందరికి నిత్యజీవమిచ్చి పరలోకం చేర్చేందుకు ఉపయోగపడతారో విశ్వాసులు ఇప్పటికైనా ఆలోచించాలి. లేఖనాలలో ఉన్నట్లు మనం కడుపుకే దాసులం కాకూడదు. దేవునిని లేఖనాల ద్వారా అనేకులకు ప్రకటిస్తే మన బ్రతుకుకు అవసరమైన ఈ జీవన సంబంధ విషయాలు నెరవేర్చుట ఆయనకు తగును. దేవునికి అన్నీ సాధ్యమే. మనల్ని, మన కుటుంబాల్ని అనేక రకాల ఉద్యోగ, వ్యాపార , వృత్తుల ద్వారా పోషింపజేయుటకు ఆయన సమర్థుడు. సంఘాలలో బోధకులన్నవారికే జీవన విషయంలో అభద్రత చోటుచేసుకుంటే ఇక విశ్వాసుల పరిస్థితేంటి? గలిబిలికి లోనుకారా! కాపరే అనేక విధాలుగా సంఘస్థుల యొద్దకు , లోకంలో గల క్రైస్తవ ధనవంతుల ఇండ్ల యొద్దకు తిరుగుతూ బ్రతుకుట అలవాటు చేసుకుంటే ఎలా? అని అనేకమంది విశ్వాసులు నేడు బాహాటంగానే విమర్శిస్తూ ప్రశ్నిస్తున్నారు. కొందరు విశ్వాసులైతే మా కాపరి ఆదివారం తప్ప మరేరోజు మాకు కనబడదని చెప్తుంటారు. ప్రక్క ఊర్లలో ఉన్న క్రైస్తవ, క్రైస్తవేతర ధనవంతుల, రాజకీయనాయకుల ఇండ్లకే తిరుగుతుంటాడని సాక్ష్యమిస్తున్నారు. ఆలాంటి కాపర్లు ప్రభువన్నట్లు జీతగాళ్ళేసుమా ! తోడేళ్ళు రాగానే విడిచి పారిపోయే స్వభావం గల వాళ్ళేయని మనం సులువుగా గ్రహించవచ్చు. వీరెంత సేపూ క్రీస్తుపేరు చెప్పి ఆస్తులు కూర్చుకొనుటకే బహు ప్రయాసపడతారు. మహాభక్తులుగా తమ నటనా చాతుర్యంతో అనేకుల్ని మెప్పిస్తుంటారు. ఎవరైనా తమకున్న శ్రమలు వీరికి చెబితే ప్రార్థన చెయ్యమంటారు. మేము మీకోసం చేస్తామని చెప్తుంటారు. ఇదేం చోద్యమోగాని వీరికి అట్టి శ్రమలొస్తే ప్రార్థనయందు నమ్మికయుంచక, వాక్యమందు ఆదరణ పొందలేక ధనవంతుల ఇండ్ల యొద్దకు తెల్లవారగానే పరుగు తీస్తారట. దైవ ప్రేమ గల అమాయక ధనవంతుని తమ మాటల గారడీతో బురుడికొట్టించి తమ పబ్బం గడుపుకుంటారని బహిరంగగానే చర్చలు జరుగుతున్నాయి. విశ్వాసులకో నీతి, వీరికో నీతి అన్న చందాన అట్టి వారి జీవితాలుంటుంటాయి. *ప్రియ పాఠకులూ.... ఒకవేళ మీ కాపరిలో ఇటువంటి లక్షణాలున్నాయేమో సరిచూసుకోండి. ఉంటే సంఘాన్ని బలపరచుటకు, సంఘానికి మేలుకలుగుటకు వారిని సరిచేయండి.*

(మిగతా వచ్చే సంచికలో)

ఈ శీర్షిక అనేక ప్రాంత క్రైస్తవ పండితుల, విశ్వాసుల అభిప్రాయలకు అక్షరార్థ రూపమేనని పాఠకులు గ్రహించగలరు.



విజయనగరం ప్రాంతంలో సుమారు 30 మండలాలపై రెవ.పిరిడిపాల్ పట్టు బింగించారని తెలుస్తోంది. ప్రతి ఫెలోషిప్‌కు తమ మినిస్ట్రీ తరుపున నెలకు 1000 రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు రెవ. పిరిడిపాల్. ఫెలోషిప్ జరిపేందుకు ఎవరికైనా స్థలాభావం ఉంటే తమ చర్చిని వాడుకోవచ్చన్నారు. విజయనగరం జిల్లాలో పరిచర్య చేయుటకు వచ్చే ఏ ఇతర ప్రాంత మినిస్ట్రీల వారైనా తమ ప్రాంత కాపర్లకు సహకారులుగా ఉండాలన్నారు. అంతేగాని తమ ప్రాంత కాపర్లను వారి అవసరాలకై వాడుకొని ఎట్టి సహాయం చేయకుండుట మంచిది కాదన్నారు. అందువలన ఇతర ప్రాంత మినిస్ట్రీల వారు విజయనగర జిల్లాలో కాపర్లను ఉచితంగా వాడుకొనుట ఇకపై సాగదని అనేకమంది కాపర్లు రెవ. పిరిడి పాల్ మాటలకు వత్తాసు పలికారు. ఇకపై విజయనగరం జిల్లాలో ఇతర ప్రాంతాలోనున్న మినిస్ట్రీల వారు తమ సేవలను ఏ విధంగా చేస్తారో వేచి చూడాల్సిందే!



# క్రైస్తవులకీ సంగతి తెలియాలి!

మిషనరీలుగా పిలువబడుతూ.... మీటింగులు పెడుతున్న వారు కొత్త వాహానం, బిల్గింగు లేక స్థలాలు కొన్నారంటే దానిక్కారణం... విదేశీయులు వీరి దగ్గరకైనా వచ్చుండాలి. లేకుంటే వీరైనా విదేశాలు వెళ్లాలి. ఇది అనేక కాపర్ల మాట. ఈ మధ్యే విశాఖ ప్రాంత వాసులైన సేవకులు కొందరు విదేశాలు వెళ్లొచ్చారు. వెంటనే కార్లు మార్చారు. కొత్తవి కొన్నారు. అలాగే బోధించేందుకు కొందరు విదేశీయులొచ్చారు....వెళ్లారు. వెంటనే మీటింగు తేర్పరచిన వారు కొత్త కార్లు కొన్నారు. వీరు ఎంతసేపు వీరి కుటుంబాల వారి కోసమే సేవకొచ్చిన ధనాన్ని వాడ్తారు గాని అనేకమంది అక్కరలు గల బీద సేవకులకు మాత్రం సహాయం చేయరని చెప్తుంటారు. "నాడు అపోస్తలులు చేసి పరిచర్యకు నేడు వీరు చేస్తున్న దానికి అసలు పోలికేలేదంటూ" తమ బాధను వ్యక్తపరుస్తుంటారనేక మంది కాపర్లు. క్రైస్తవులందరకీ ఈ విషయాలు తెలియజేయాలని వారి కోరిక. అందువల్ల ధన, వస్తు, వాహన, స్థలాలు కొనుట యందు ఆపేక్ష గల అట్టి వారికి బుద్ధి చెప్పొచ్చని అభిప్రాయపడుతున్నారు. విశ్వాసులు దేవుని వాక్యంలో ఎదుగుతూ బలపడితే మా బోటి కాపర్లకు మేలు జరుగుతుందంటున్నారు. అట్టి విశ్వాసుల సహకారంతో విదేశీయుల ధనంతో తమ పబ్బం గడుపుకుంటున్న మిషనరీల వారిని నిలదీసేందుకు అవకాశ ముంటుందని భావిస్తున్నారు. పరిస్థితులు గమనిస్తుంటే ఆయా కాపర్ల మాటల్లో అత్యధిక శాతం నిజం ఉందంటున్నారు సంఘాల్లో గల పెద్దలన్పించుకుంటున్న వారు. ఏదేమైనా దేవుని సేవ 'సక్రమంగా' జరగాలన్నదే క్రైస్తవనాడు కోరిక. మా కోరికను దేవుడు దీవించుగాక! మీరూ ప్రార్థించండి. దేవుడు తప్పక వింటారు. ఇప్పటికే అనేకుల ప్రార్థన విన్న దేవుడు తీర్పు మొదలుపెట్టారన్నది గత మూడున్నరేండ్ల నుండి జరుగుతున్న విషయాలను బట్టి అవగతం అవుతుంది.

-కనకరాజు.వై

*To be Continue....*

# SET AN EXAMPLE

## 1 CORINTHIANS 4:17

Throughout Scripture, setting an example is an important element of discipleship.

- Matthew 11:29 - "Take my yoke upon you."
  Jesus told his followers to learn from his example of gentleness and humility.
- Philippians 3:17 - "Pattern your lives after mine."
  Paul urged believers to follow his example of enthusiasm, perseverance, and maturity.
- 1 Thessalonians 1:6-7- "You imitated both us and the Lord ... You yourselves became an example." The new Christians at Thessalonical received training in discipleship from Paul, and even in suffering they modeled before others what they had learned.
- 1 Timothy 1:16- "But that is why God had mercy on me, so that Christ Jesus could use me as a prime example of his patience with even the worse sinners." Paul used his unworthiness to receive Christ as an example of grace so that no one would hold back from coming to Christ.
- 1 Peter 5:3- "Don't lord it over the people assigned to your care, but lead them by your good example." Peter taught Christian leaders to lead by example, not by commands.

Paul told the Corinthian believers to follow his example. As the body of Christ, believers must show Christ to the world by being examples. Nonbelievers should be able to see Christ in believers and be so drawn to what they see that they seek Christ and his salvation. What kind of example are you?

*గమనిక : ఈ శీర్షికలో ఆర్టికల్స్ రెవ.షాలేమ్ ఇశ్రాయేలు ఇచ్చినవి*

# మీ ఇంట్లో..... లవంగం ఉందా!

❖ పంటినొప్పి తీవ్రంగా బాధిస్తుంటే వెంటనే ఒక లవంగం మొగ్గ నమిలితే ఆ బాధ నుంచి ఉపశమనం పొందవచ్చు. అంతే కాకుండా పంటి నొప్పి బాధిస్తున్న చోట లవంగ నూనెను రెండు చుక్కలు వేసినా నొప్పి నుంచి ఉపశమనం పొందవచ్చు.

❖ నోటి నుంచి దుర్వాసన వస్తుంటే రెండు లవంగ మొగ్గలు నమిలితే దుర్వాసన దూరమవుతుంది.

❖ దగ్గు బాధిస్తుంటే ఒక టీ స్పూను పటిక బెల్లంలో రెండు లవంగ మొగ్గలు కలిపి మెత్తగా పొడిచేసి తీసుకుంటే త్వరగా ఉపశమనం లభిస్తుంది.

❖ జలుబు, తలనొప్పితో బాధపడుతుంటే లవంగం పేస్టును నుదుటిపై రాసుకుంటే జలుబు, తలనొప్పి మాయమవుతాయి.

❖ కీళ్ల నొప్పులు, నడుం నొప్పులు ఉన్నప్పుడు లవంగ నూనెను మర్ధన చేస్తే ఎంతో హాయిగా ఉంటుంది.

❖ గొంతు వాపు వచ్చినపుడు లవంగ నూనెలో కొద్దిగా అల్లం రసం, తేనె కలిపి తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది.

❖ కనురెప్పలు బరువుగా, నొప్పిగా ఉన్నప్పుడు కొద్దిగా లవంగ పొడరులో కాసిన్ని నీళ్లు కలిపి పేస్టులా చేసి కనురెప్పలపై రాసుకుంటే ఆ బాధ నుంచి విముక్తి లభిస్తుంది.

Rokkam Raju
SHARON SERVICES
(REPUTED CHRISTIAN)
DESIGNERS & PRINTERS
HYDERABAD
CALL : 9247859435, 9705211609



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్బోధకులకు చెక్ పెట్టే....?!

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# తండ్రియైన దేవుడు

-వైకెయార్

★ దేవుడే మనందరను పరిపాలించు రాజు

★ ఏ మానవుడును దేవుని ఎప్పుడును చూచియుండలేదు.

*ప్రియులారా!*

నేటి సమాజంలో శరీరానికి సంబంధించి చెప్పుటకు తండ్రి, తల్లి ప్రతివారికి కలరు. వారి వలనే పుట్టాము అని ఆలోచిస్తే శాస్త్రపరంగా నిజమే కావచ్చును. అలాగైతే ఈ లోకంలో అనేక దంపతులకు పిల్లలు కలుగక పోవుట చూస్తున్నాం. అలాంటి వారిలో ఎందరో ఎంతో ఆరోగ్యం, అందం కలవారు కూడా ఉంటారు. అనారోగ్యంగా కనబడేవారికి పిల్లలు లేరంటే నమ్మబుద్ధి వేస్తుంది. దానిక్కారణం శరీర లోపం కాబట్టి. మరి ఆరోగ్యం, అందం గల వారికిని పిల్లలు పుట్టక పోవుట చూస్తే ఆశ్చర్యమే. తల్లి తండ్రులగుటకు అందం, ఆరోగ్యం కారణంకాదు అని తెలుసుకున్నాం. మరి కొంత మందికి అనేక సంవత్సరాలు గడచి ఇక పుట్టరు అనుకునే సమయాన పిల్లలు పుట్టుట కూడా మనలో అనేకులకు తెలిసిన సంగతే.

ప్రియులారా! ఇలా జరుగుటకు కారణమేంటి అని ఆలోచిస్తే అది మనచేతిలో లేదని తెలుస్తుంది. చరాచర సృష్టిని చేసి, ఈ విశ్వాన్ని ఒక క్రమపద్ధతిలో చలింపజేస్తున్న తండ్రియైన దేవుడని ఆస్తికులు (దేవుడున్నాడని నమ్మేవారు) ఒప్పుకుంటారు. ఈ విశ్వంలో "ఒక మహాశక్తి" ఏదో ఉందని, దాని కారణంగానే ఈ సృష్టి నడిపింపబడుతుందని శాస్త్రవేత్తల్లో కొందరు చెప్పుట మనకు విదితమే. ఎవరేమనుకున్నా, క్రైస్తవులమైన మనకుతెలిసింది తండ్రియైన దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా ఈ సృష్టిని చేసినట్లు. ఆయనకే పరలోకమందును ఇహలోకమందును అధికారం ఇచ్చినట్లు.ఈ సంగతులను బైబిలు చదివి గ్రహించిన "వారెవరైనను" సుళువుగా అర్థం చేసుకోగలరు. "బైబిలు గ్రంథం" దేవుని ఉద్దేశాన్ని, శక్తిని, నిత్యత్వంను తెలియజేస్తుంది. దేవుడు సర్వలోకుల కోసం ఇచ్చిన గ్రంథం బైబిలు. ఇది ఏ ఒక్కరి సొంతంకాదు, మతగ్రంథమసలేకాదు.

ఈలోకంలో తల్లి తండ్రులకు పిల్లలు కలుగుట వారి అభివృద్ధి, వారు ఫలించు విధానం, మనకు దేవుని వద్ద నుండి వచ్చిన ఆశీర్వాదమని దేవుని గ్రంథమైన బైబిల్లో గల కొన్ని మాటలు చూడండి!

**★ తండ్రియైన దేవుడు తన ప్రియుని (యేసుక్రీస్తు) యందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్త ప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై మనలను ముందుగా తన కోసరము నిర్ణయించుకొని, మన తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.**

పైవాక్యాన్ని ధ్యానిస్తే పరలోకానికి సంబంధించిన ప్రతి ఆశీర్వాదం యేసుక్రీస్తు నందు ఉచితంగా మనందరకు ఇచ్చి, తన యొద్దకు తిరిగి రప్పించుకొను సంకల్పం దేవునికి కలిగియున్నట్లు తెలుస్తుంది. సృష్టిని చేయకమునుపే ఆయన మన గురించి ఆలోచన చేసెను. అంతగా ఆలోచించి మనలను చేసిన దేవునికి మనం ఎంతైనా స్తోత్రములు చెల్లింపబద్ధులం. ఇంతగొప్పదైన ఆయన ప్రణాళిక వలనే మనము ఈ లోకంలో ఆడంబరముగా జీవిస్తున్నామని తెలుసుకొనుట ఉత్తమం కాదంటారా? తెలుసుకున్న మనం ఆయన కోసం జీవిస్తున్నామా? మనకోసం మాత్రమే జీవించి నశించిపోతున్నామా?ఆలోచించాలి. ఆ దేవునికి మనమేమి ఇవ్వలేమా? అంటే ఇవ్వగలం. అదేంటంటే ఆయనను గురించి తెలియని అనేకులకు తెలియపర్చుటే. తద్వారా అందర్ని ఆయన రక్షణ లోకి నడిపించుటయే. మన తండ్రియైన దేవునిని, కుమారుడైన యేసుక్రీస్తును లోకానికి ప్రకటించి, వారు మనకు చేసిన మేలును అనేకులకు తెలియపరచాలి. అందరికి వారిచ్చు నిత్యజీవాన్ని గూర్చిన సంగతులను తెలియజెప్పుటే మనం ఆ దేవునికిచ్చునది. అదే మనం చెల్లించే కృతజ్ఞత. దేవుడు తన సంకల్పం ప్రకారం మన పితరులను, వారిద్వారా మనలను, మనద్వారా కుమారులను కుమార్తెలను తర తరాలుగా బహుమతిగా ఇస్తున్నాడని గ్రహించాలి. మన అందచందాలు, ఆరోగ్య, భాగ్యాలు మనకు సంతానాన్ని ఇవ్వలేవు.

**★ గర్భ ఫలము ఆయన యిచ్చు బహుమానమే**

మన పిల్లలను మనకు బహుమతిగా (అందరికీ బహుమానాలురావు) ఇచ్చుటకు గల కారణం కొంత పై వివరణలో తెలుసు కున్నారు. మరికొంత దేవుడు మన గూర్చి వ్రాయించినది.

**★ యేసుక్రీస్తు ఆదియై యుండి ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యత కలుగునిమిత్తము, ఆయన ఆదియైయుండి మృతులలోనుండి లేచుట విషయములోను ఆది సంభూతుడుగా లేచినవాడు. ఆయనయందు సర్వపరిపూర్ణత నివసింపవలెననియు, ఆయన సిలువ రక్తముచేత సంధి చేసి ఆయన ద్వారా సమస్తమును, అవి భూలోకమందున్నవైనను పరలోకమందున్నవైనను, వాటినన్నిటిని ఆయన ద్వారా తనతో సమాధానపరచుకొనవలెననియు తండ్రికి అభీష్టమయెను.**

తన కుమారుడైన యేసుక్రీస్తును తండ్రియైన దేవుడు ఎలాకన్నాడో అలాగే మనకును పిల్లలను ఇచ్చుచున్నాడు. భూమిపై తనకుమారుడు ఎలా జీవించాడో అలాగే మన పిల్లలు జీవించాలని ఆశపడిన తండ్రియైన దేవుని ఇష్టాన్ని నెరవేరుద్దాం.


అప్పుడు ఆయన కుమారుడెలాగైతే మరణాన్ని జయించి లేచి తండ్రి దగ్గరకు చేరారో అలాగే మనము తండ్రి దగ్గరకు చేరుతాం. (ఇంకా వుంది)

*ప్రియమైన పాఠకులకు!*


మీరు మా యందు చూపుతున్న అభిమానానికి కృతజ్ఞతలు. మీరు వ్రాస్తున్న ఉత్తరాలు, చేస్తున్న ఫోన్లు, ఇస్తున్న ఎస్.ఎమ్.ఎస్.లు నా కెంతో ఆదరణ కల్గిస్తుంటాయి. ఉత్తరాలనైతే పదే పదే చదువుతుంటాను. బైబిల్లో మీ కెలాంటి ప్రశ్నలున్నా క్రైస్తవనాడుకు ఉత్తరం వ్రాయండి. అందుకు తగ్గ వివరణ ఇచ్చేందుకు మా వంతుగా ప్రయత్నిస్తాం. మా వివరణల్లో మీకేమైనా సందేహాలుంటే తప్పక ఉత్తరాల ద్వారా సంప్రదించగలరు. క్రైస్తవనాడుకు అనేక విధాల సహకరిస్తున్న అందరిని గూర్చి మా కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకుంటుంటాం. టీ.వి.ఛానల్లోనైనా, పుస్తకాల్లోనైనా వాక్యానికి వ్యతిరేకంగా ఎవరు బోధించిన క్రైస్తవనాడు తగిన విధంగా ఖండించుటకు ముందుంటుంది. వారి దుర్భోదల్ని బట్టబయలు చేస్తుంది. క్రైస్తవనాడు ఎవరియందు పక్షపాతం చూపదు. ఎవరికి బాకా ఊదదు. మంచిని చెబుతుంది. చెడును ఎండగడుతుంది. సక్రమమైన బోధలు అందించుటలో ముందుంటుంది. అందుకు మాకు దేవుడే సహాయకులు. దేవునికి స్తోత్రం. -ఎడిటర్

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ అబ్రహాం లింకన్‌ను హత్య చేశారని అందరికీ తెలుసు కానీ, ఆయన పెంచుకున్న 'ఫిడో' అనే కుక్కను కూడా హత్య చేశారని చాలా మందికి తెలియదు.




❖ మనిషి తన జీవితకాలంలో నడిచిన సరాసరి దూరం భూమి చుట్టు కొలతకు రెండింతలు ఉంటుంది.

❖ అతి తక్కువగా నిద్రపోయే జంతువులు ఏనుగులు. అవి రోజుకు కేవలం రెండు గంటలే నిద్రపోతాయి.



❖ నీరు గడ్డకట్టడం సహజమే కానీ జలపాతం గడ్డకట్టుట ఓ వింతే. 1848, 1911, 1932 లలో నయగరా జలపాతం గడ్డకట్టి పోయిందట.



❖ ఆరోగ్యంగా ఉన్నవారి గోళ్లు సంవత్సరానికి రెండు సెంటీమీటర్లు పెరుగుతాయి.

## అమ్మో...... పాము

❖ నిజమైన మాంసాహారులంటే పాములే. ఎందుకంటే అవి గుడ్డు లేదా ఇతర ప్రాణులనే తింటాయి తప్ప మొక్కలకు సంబంధించినవి అంటే.... పండ్లు, ఫలాలు, ఆకులు అసలు ముట్టనే ముట్టుకోవు.

❖ టాస్మేనియాలో మూడు రకాల పాములు మాత్రమే ఉంటాయి. అన్నీ మహా విషపూరితమైనవి. వాటి బారిన పడినవాళ్లు ఎవరూ బతకలేదట.



❖ కొన్ని పెంపుడు పావురాలు ఆహారం కోసం బయటికి వెళ్లినప్పుడు తిరిగొచ్చే దారిని గుర్తుంచుకోవడానికి తక్కువ ఎత్తులో ఎగురుతూ పోతాయట.





❖ శీతాకాలంలో ఈఫిల్‌టవర్ ఆరు అంగుళాలు ముడుచుకుపోతుంది. వేసవికాలంలో ఎప్పట్లాగే ఒరిజినల్ ఎత్తుకు వచ్చేస్తుంది.

❖ నాలుక తడారిపోయినప్పుడు (నోట్లో లాలాజలం లేనప్పుడు) ఎలాంటి రుచిని గుర్తించలేదు.

❖ చాలా దేశాల్లో గ్రీటింగ్ కార్డ్‌పై సంతకం చేసేటప్పుడు తమ ముద్దు పేరునే వాడతారట. అమెరికాలో ఎనభై శాతం మంది తమ పెట్‌నేమ్ తోనే సంతకం చేసి పంపిస్తారు.




❖ వెల్లకిలా పడుకుని హాయిగా నిద్రపోయేది ఒక్క మనుషులు మాత్రమే. జంతువులకు గానీ, పక్షులకు గానీ ఆ అవకాశం లేదు.

RNI APTEL / 2006 / 17980

★ మనుష్యులను నమ్ముకొనుట కంటే యెహోవాను ఆశ్రయించుట మేలు



# నూతన కమిటీ



రెవ. జోసఫ్ ప్రకాష్

__*మార్చి 7, విజయనగరం:*__ సిమ్స్ చర్చి నూతన భవన నిర్మాణ కమిటీ ఏర్పడింది. కమిటీ మరియు తదితర వివరాలు సంఘ సెక్రటరీ ఆర్.ఎస్. జాన్ త్వరలో అందరికీ తెలియజేస్తానన్నారు. చర్చి నిర్మాణ విషయంలో రెవ. జోసఫ్ ప్రకాష్ సంఘస్థులపై పట్టు బిగించినట్లు తెలుస్తోంది. ఓ వర్గాన్ని జోసఫ్ ప్రకాష్ తనదైన శైలిలో ఆకట్టుకొని నిర్మాణానికి సంబంధించిన కమిటీని ఏర్పరచుటలో కృతకృత్యుడైనట్లేనని సంఘంలో గుసగుసలు విన్పిస్తున్నాయి. ప్రస్తుతం ఆయన ఉద్యోగాలకేం ఢోకా లేదని వినికిడి.


ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు తోట-తీగ-ఫలం

బైబిల్‌లోని యోహాను సువార్త అనే పుస్తకంలో యేసుక్రీస్తు చెప్పిన మాటలివి.

"నా తండ్రి తోటయజమాని. నేను నిజమైన ద్రాక్షతీగను. నాలో ఫలం కాయని కొమ్మలన్నిటిని నా తండ్రి పూర్తిగా కొట్టి వేస్తాడు. ఫలమిచ్చే కొమ్మల్ని, అవి యింకా ఎక్కువ ఫలమిచ్చేటట్లు చేయటానికి వాటికొనల్ని కత్తిరిస్తాడు. నేను మీకు బోధించిన విషయాలవల్ల ఎక్కువ ఫలమిచ్చేటట్లు మీరిదివరకే కత్తిరింపబడ్డారు. నాలో ఐక్యమై ఉండండి. నేను మీలో ఐక్యమై వుంటాను. కొమ్మ స్వతహాగా ఫలమివ్వలేదు. అది తీగకు అంటుకొని వుండాలి. అదేవిధంగా మీరు నాలో ఉంటేనే ఫలమివ్వగలరు."

"మీరు నాలో, నా ఉపదేశాలు మీలో ఉంటే మీరు మీకిష్టమైన దేదైనా అడగండి. అది మీకిస్తాను. కోరింది జరుగుతుంది. మీరు ఎక్కువ ఫలం ఫలించి నా శిష్యులుగా వుంటే నా తండ్రి మహిమ వ్యక్తం చేసిన వాళ్ళౌతారు. నా తండ్రి నన్ను ప్రేమించినట్లు నేను మిమ్మల్ని ప్రేమించాను. నా ప్రేమకు పాత్రులై ఉండండి. నేను నా తండ్రి ఆజ్ఞలకు లోబడి ఆయన ప్రేమలో నిలిచియున్నట్లుగా మీరు నా ఆజ్ఞలకు లోబడినట్లైతే నా ప్రేమలో నిలిచియుంటారు. నా ఆనందం మీరు కూడా పంచుకోవాలని, మీరు సంపూర్ణంగా ఆనందించాలని మీకీ విషయాన్ని చెప్పాను."

"తండ్రి" అంటే దేవుడు. యేసుక్రీస్తు కుమారుడు. ఆయనను నమ్మినవారు మంచి ద్రాక్షపండ్లు. యేసుక్రీస్తు ప్రేమాస్వరూపి. ఆయన యందు విశ్వాసముంచిన వారికి ఆయన స్వయంగా అనుభవించే ఆనందాన్ని పంచి ఇస్తానంటున్నాడు. యేసుక్రీస్తు ప్రభోదాలన్నీ ఇలా సూచనాత్మకంగానే వుంటాయి. రెండుసార్లు నిదానంగా చదివితే సామాన్య మానవుడికి సహా సులభంగా అర్ధమౌతాయి. ఇలా ఎన్నో ఉపమానాలు వున్న క్రొత్త నిబంధన గ్రంథము మా దగ్గర వుంది. యేసు బోధలన్నీ అందులోని మొదటి నాలుగు పుస్తకాలలో, ఆయన భోదల సారాంశం. వాటిపై వ్యాఖ్యలు, సద్విమర్శలు, కువిమర్శలు ఉంటాయి. చదవాలనుకునే వారికి క్రొత్త నిబంధన గ్రంధాన్ని ఉచితంగా పంపిస్తాం. నేడే మాకు వ్రాయండి.


**నిరీక్షణ**

ఇదీ అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.608,
సీతమ్మధార, విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!


# బేతని పబ్లిక్ స్కూల్ ప్రాజెక్ట్ వర్క్ ఎగ్జిబిషన్ -2010

__*మార్చి 13,14 పి.యం.పాలెం :*__ స్థానిక బేతని పబ్లిక్ స్కూల్ యాజమాన్యం పిల్లలచే ప్రాజెక్ట్ వర్క్ ఎగ్జిబిషన్- 2010 ఏర్పాటు చేసింది. లవ్ -ఎన్-కేర్ మినిస్ట్రీ అధినేత రెవ. డా. పి. యేసుపాదం ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. స్కూల్ పిల్లల తల్లిదండ్రులే కాక పరిసర ప్రాంతీయులందరూ ఎగ్జిబిషన్‌ని సందర్శించారు. విదార్ధులు చిత్రలేఖనంతో పాటు ప్రపంచవ్యాప్తంగా పేరెన్నికగన్న అనేక కట్టడాల నమూనాలను తయారు చేసి ప్రదర్శించారు. పిల్లల్లో సృజనాత్మకత పెంచేందుకు ప్రతి సంవత్సరం ఈ విధంగా చేయుట బేతని స్కూల్ యాజమాన్యానికి అలవాటే. స్కూల్ ప్రాంగణంలోకి అడుగిడగానే నేలపై కన్పించే భారత దేశపు చిత్ర పటం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆ విధంగా బేతని సంస్థవారు భారతదేశం యెడల తమకు గల మక్కువను చాటారని తెలుస్తోంది. అలాగే బేతని ఆధ్వర్యంలో చేపట్టిన పత్రి విధమైన సువార్తా కార్యక్రమంలోనూ భారత దేశంపై ఓ ప్రత్యేకమైన పాటపాడుట కద్దు. విద్యార్ధుల్లో సృజనాత్మకత పెంపొందించేందుకు బేతని స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషిని ఆ ప్రాంతీయులు అభినందిస్తున్నారు.







★ మనుష్యుల సహాయము వ్యర్థము

Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20